# Osmania University, Hyderabad.

CBCS Pattern of B.A.,

Syllabus

**Telugu (Modern Language) - Paper - 1**

**1st Semester**

**ప్రాచీన పద్యభాగం**

1. కాల కౌశికుడు
2. సత్యభామ సాంత్వనం
3. సంవరణుని తపస్సు

**ఆధునిక కవిత్వం**

1. రాజధర్మాలు
2. మానవ గీతం

**ఉపవాచకం**

ప్రతిమా నాటకము

**భాషా విభాగం**

నివేదికా రచన

సాధారణ వ్యాసం

సూచన : పలు అంశాల మీద వ్యక్తులకు, అధికారులకు నివేదికలు రాసే తీరు పట్ల, భిన్న భిన్న విషయాల గురించి వ్యాసాలు రాసే తీరు పట్ల సూచనలు, అభ్యాసాలను విద్యార్థులకిచ్చి అధ్యాపకులు ప్రోత్సహించాలి.

పాఠ్యగ్రంథం : తెలుగు అకాడమీ ప్రచురించిన ప్రాణహిత. మోడర్న్ లాంగ్వేజ్ (తెలుగు). డిగ్రీ ద్వితీయ భాష (తెలుగు) పాఠ్య గ్రంథమైన సాహితీ మంజీరలోని రెండు పాఠాలు (సంవరణుని తపస్సు, శ్రీరంగక్షేత్ర మహిమ) ఉస్మానియా విశ్వవిద్యాలయ పరిధిలోని మోడర్న్ లాంగ్వేజ్ (తెలుగు) విద్యార్థులకు నిర్దేశించనైనది.

**పరీక్షా పద్ధతి**

| | |
|---|---|
| ఎ. ఇంటర్నల్ ఎసెస్‌మెంట్ | 20 మార్కులు |
| బి. సెమిస్టర్ పరీక్ష | 80 మార్కులు |

**Osmania University, Hyderabad.**

CBCS Pattern of B.A.,

**Telugu (Modern Language)**

**1st Semester - Model paper - 1**

**సమయం 3 గం॥** **మార్కులు - 80**

## భాగం .... అ

**ఈ క్రింది వాటిలో ఏవైనా ఐదు ప్రశ్నలకు సమాధానాలు రాయండి. (5 × 4 = 20)**

**సందర్భ సహిత వ్యాఖ్యలు**

1. చోర శబ్దము సెవి సోకె నీ చేత
2. పవన విరహిత నిభృత దీపంబు పగిది
3. సర్వ సంపన్నుడైన సామాన్య మానవుడివి
4. మేడి పండు వలెనే యంజూరమున్ జూతురే

**సంగ్రహ సమాధానాలు**

5. సంస్కృతంలో 'ప్రతిమ' నాటక రచయిత ఎవరు? అతని ఇతర రచనలను పేర్కొనండి.
6. నాంది, విష్కంభం, భరత వాక్యం లక్షణాలను తెలపండి.
7. గౌరన కవిని పరిచయం చేయండి.
8. సంవరణుడు చేసిన తపస్సును వర్ణించండి.

## భాగం .... ఆ (5 × 12 = 60)

**సూచన : అన్ని ప్రశ్నలకు జవాబులు వ్రాయుము.**

9. ఏదేని ఒక పద్యానికి సమగ్ర వ్యాఖ్య రాయండి.

ఎ) ఏమేమీ, కలహాశనుండచటి కై యేతెంచి యిట్లాడెనా?
యా మాట ల్సెవి యొగ్గి తావినియెనా? యా గోపికా వల్లభుం
డేమే మాడెను రుక్మిణీ సతియు? నీవింకేటికిన్ దాచెదే?
నీ మోమాటలు మాని నీరజముఖీ! నిక్కంబెఱింగింపవే.

బి) నాళీకాప్తుడు గోరగించునట మున్ ప్రత్యూష కాలంబునన్
వాలాయంబుగ ఫుల్లతామరస భవ్యంబైన శృంగారపుం
గేళాకూళిని దీర్థమాడి యనురక్తిని ధౌత కాషాయుడై
ఫాలాది స్థలులందు నవ్యభసిత ప్రాగల్భ్య మేపారగన్

10. ఎ) సత్యభామ ఆగ్రహాన్ని శ్రీకృష్ణుడు ఓదార్చిన తీరు వివరించండి.

లేదా

బి) సంవరణుని తపస్సును వర్ణించండి.

11. ఎ) 'మానవ గీతం' కవితా ఖండికలోని అభ్యుదయ భావాలను వెల్లడించండి.

లేదా

బి) 'రాజ ధర్మాలు' పాఠ్యభాగ సారాంశాన్ని రాయండి.

12. ఎ) భరతుని పాత్రను భాస మహాకవి తీర్చిదిద్దిన తీరు తెలపండి.

లేదా

బి) భాసుని 'ప్రతిమ' నాటక సారాంశాన్ని రాయండి.

13. ఎ) గ్రామంలో జరిగిన వరుస దొంగతనాలకు హేతువులను పేర్కొంటూ, తగిన పరిష్కారాలను సూచిస్తూ డి.ఎస్.పి.కి ఒక నివేదికను ఊహాత్మకంగా రాయండి.

లేదా

బి) యువతరంలోని నిరుద్యోగ సమస్యను పరిష్కరించే సూచనలను చేస్తూ సమగ్ర వ్యాసం రాయండి.

**Osmania University, Hyderabad.**

CBCS Pattern of B.A.,

Syllabus

**Telugu (Modern Language) - Paper - 2**

**2nd Semester**

**ప్రాచీన పద్యభాగం**

1. సుభద్ర పరిచర్య
2. శ్రీరంగక్షేత్ర మహిమ

**ఆధునిక కవిత్వం**

1. పోతన చరిత్రము
2. బుద్ధుని ఉపదేశం

**వచన విభాగం**

1. తెలుగు భాషపై ఉర్దూ ప్రభావం
2. గురువుగారి అపూర్వ ఆదరణ
3. పాతికేళ్ళ కవిత్వంలో భావుకత

**భాషా విభాగం**

లేఖా రచన

సృజనాత్మక రచన

(కథ, స్థానిక విశేషాలు)

సూచన : పలు అంశాల గురించి లేఖలు, కథలు, స్థానిక విశేషాలు రాసే విధంగా అధ్యాపకులు విద్యార్థులకు శిక్షణ ఇవ్వాలి.

**పరీక్షా పద్ధతి**

| | |
|---|---|
| ఎ. ఇంటర్నల్ ఎసెస్‌మెంట్ | 20 మార్కులు |
| బి. సెమిస్టర్ పరీక్ష | 80 మార్కులు |

# Osmania University, Hyderabad.
CBCS Pattern of B.A.,
**Telugu (Modern Language)**
**2nd Semester - Model paper - 2**

**సమయం 3 గం॥** **మార్కులు - 80**

## భాగం .... అ

**ఈ క్రింది వాటిలో ఏవైనా ఐదు ప్రశ్నలకు సమాధానాలు రాయండి. (5 × 4 = 20)**

**సందర్భ సహిత వ్యాఖ్యలు**

1. పుణ్యనికరంబు శ్రీరంగ పురవరంబు
2. తృప్తి యే రీతి నుండెనో తెలియరాదు
3. కంటన్నీ రొదపు కాలకంఠునికైనన్
4. స్థూపములు రహించె ధర్మ సూత్రాంచితముల్

**సంగ్రహ సమాధానాలు**

5. చేరా చర్చించిన విప్లవ కవిత్వ ధోరణిని వివరించండి.
6. అశోకుని ధర్మసూత్రాలను పేర్కొనండి.
7. వానమామలై వరదాచార్యులను గూర్చి తెలపండి.
8. శ్రీనాథుడు పోతన ఇంటికి వచ్చినప్పటి స్థితిని తెలపండి.

## భాగం .... ఆ (5 × 12 = 60)

**సూచన : అన్ని ప్రశ్నలకు జవాబులు వ్రాయుము.**

9. ఏదేని ఒక పద్యానికి సమగ్ర వ్యాఖ్య రాయండి. (కవిపరిచయం + సందర్భం + ప్రతిపదార్థం + తాత్పర్యం)

ఎ) రమణ జెలంగు నన్నగరి రంగ విమాన శిఖాంత రత్న కుం
భములు నిజద్యుతిం బొదువ బ్రత్యహమున్ జనహేళి చూచి దెం
దమున సదా చరించు నను దార్చ రమాపతియే, తదేక ర
త్నముగ ననంత రత్నత వృథా యనుచుంద దపాస్త తేజుడై.

బి) వెలది కెమ్మోవి గని జపావృత్తి మఱచె
దరుణి లేగౌను గని హరిస్మరణ మఱచె
గడమయననేల? వేస మొక్కటియ తక్క
మఱచె నన్నియునా కృత్రిమ త్రిదండి.

10. ఎ) సుభద్ర పరిచర్య పాఠ్యభాగ సారాంశాన్ని రాయండి.

లేదా

బి) శ్రీరంగక్షేత్రం గొప్పతనాన్ని వర్ణించండి.

11. ఎ) శ్రీనాథుడు భార్యా వియోగంతో బాధపడిన తీరు వివరించండి.

లేదా

బి) గౌతమ బుద్ధుని వైరాగ్యాన్ని వివరించండి.

12. ఎ) సదాశివ పేర్కొన్న ఉత్తమ గురువులను గురించి రాయండి.

లేదా

బి) తెలంగాణ భాషలో ఎక్కువగా ఉర్దూ పదాలు రావడానికి కారణాలను పేర్కొనండి.

13. ఎ) కళాశాలలో తగిన వసతులను కల్పించాలని, అధ్యాపక సిబ్బందిని పెంచాలని అభ్యర్థిస్తూ కార్యదర్శికి లేఖ రాయండి.

లేదా

బి) జీవితంలో ఉన్నత స్థాయికి ఎదగాలంటే ఏవిధంగా ప్రణాళిక వేసుకోవాలో వివరిస్తూ వ్యాసం రాయండి.

# Osmania University, Hyderabad.

CBCS Pattern of B.A.,

Syllabus

**Telugu (Modern Language) - Paper - 3**

**3rd Semester**

## తెలుగు సాహిత్య చరిత్ర – ప్రాచీన యుగం

1. సాహిత్య చరిత్ర అధ్యయన ప్రయోజనం – యుగ విభజన తీరు
   ప్రాఙ్నన్నయ యుగం – కవిత్రయ యుగం – భారతం ఇతర రచనలు
2. శివకవుల యుగం – పాల్కురికి సోమనాథుడు
   కావ్యయుగం – శ్రీనాథుడు – పోతన
3. ప్రబంధ యుగ లక్షణాలు – విశేషాలు
   అష్టదిగ్గజ కవుల పరిచయం … వివరంగా తెలుసుకోవల్సిన కవులు –
   పెద్దన, తిమ్మన, శ్రీకృష్ణదేవరాయలు, ధూర్జటి, రామరాజ భూషణుడు మొదలైన వారు
4. పదకవులు : అన్నమయ్య, త్యాగయ్య, రామదాసు, రాకమచర్ల వెంకటదాసు, పోతులూరి వీరబ్రహ్మం
5. శతక సాహిత్య పరిచయం – సుమతీ, వేమన, ధర్మపురి శేషప్ప, దాశరథి శతకాలు
   యక్షగానాలు – చెర్విరాల బాగయ్య.

## ఆధార గ్రంథాలు


1. ఆంధ్ర సాహిత్య చరిత్ర సంగ్రహం – ఆచార్య ఖండవల్లి లక్ష్మీరంజనం
2. తెలుగు సాహిత్య సమీక్ష 1,2 భాగాలు – ఆచార్య జి. నాగయ్య
3. ఆంధ్ర వాఙ్మయ చరిత్ర – ఆచార్య దివాకర్ల వేంకటావధాని
4. ఆంధ్ర సాహిత్య చరిత్ర – పింగళి లక్ష్మీకాంతం
5. సామాజిక చారిత్రక నేపథ్యంలో తెలుగు సాహిత్య చరిత్ర – డా॥ ముదిగంటి సుజాతారెడ్డి
6. తెలంగాణ సాహిత్య చరిత్ర – ఆచార్య ఎస్.వి. రామారావు
7. తెలుగు సాహిత్య చరిత్ర – డా॥ వెలమల సిమ్మన్న
8. ముంగిలి – డా॥ సుంకిరెడ్డి నారాయణ రెడ్డి.

# Osmania University, Hyderabad.

CBCS Pattern of B.A.,

**Telugu (Modern Language)**

**3rd Semester - Model paper - 3**

**సమయం 3 గం॥** **మార్కులు - 80**

## భాగం .... అ

**ఈ క్రింది వాటిలో ఏవైనా ఐదు ప్రశ్నలకు సమాధానాలు రాయండి. (5 × 4 = 20)**

1. ఎర్రన
2. శ్రీకృష్ణ దేవరాయలు
3. అన్నమయ్య
4. హరవిలాసం
5. భోగినీ దండకం
6. పారిజాతాపహరణం
7. ఇతిహాసం
8. సంకీర్తన

## భాగం .... ఆ (5 × 12 = 60)

**సూచన : అన్ని ప్రశ్నలకు జవాబులు వ్రాయుము.**

9. ఎ) ప్రాఙ్నన్నయ యుగంలోని భాషా సాహిత్యాల స్థితిని తెలపండి.

లేదా

బి) నన్నయ భారత అవతారిక విశేషాలను పరిచయం చేసి ఆయన కవితా రీతులను వివరించండి.

10. ఎ) పాల్కురికి సోమన రచనలను పరిచయం చేయండి.

లేదా

బి) పోతన కవిని పరిచయం చేసి రచనా రీతులను వివరించండి.

11. ఎ) ప్రబంధ యుగం అంటే ఏమిటి? ఆ యుగ లక్షణాలను వివరించండి.

లేదా

బి) అల్లసాని పెద్దన, ధూర్జటి కవులను, వారి కావ్యాలను పరిచయం చేయండి.

12. ఎ) పద కవిత్వం అంటే తెలిపి త్యాగయ్య, రామదాసులను పరిచయం చేయండి.

లేదా

బి) రాకమచర్ల, రామదాసు, పోతులూరి వార్ల ప్రత్యేకతను తెలపండి.

13. ఎ) శతక ప్రక్రియ లక్షణాలను తెలిపి సుమతి, దాశరథి శతకాలను పరిచయం చేయండి.

లేదా

బి) యక్షగాన లక్షణాలు తెలిపి చెర్విరాల బాగయ్య ప్రత్యేకతలను వివరించండి.

# Osmania University, Hyderabad.

CBCS Pattern of B.A.,

Syllabus

## Telugu (Modern Language) - Paper - 4

## 4th Semester

## తెలుగు సాహిత్య చరిత్ర - ఆధునిక యుగం

**I.** సమగ్ర పరిచయం

1. ఆధునికత నేపథ్యం 2. కందుకూరి వీరేశలింగం 3. గురజాడ వెంకట అప్పారావు
4. విశ్వనాథ సత్యనారాయణ 4. గుఱ్ఱం జాషువ 6. శ్రీశ్రీ

**II.** 1. మాడపాటి హనుమంత రావు 2. సురవరం ప్రతాపరెడ్డి 3. కాళోజీ నారాయణ రావు
4. దాశరథి కృష్ణమాచార్యులు 5. సి. నారాయణ రెడ్డి

**III.** నవల

1. వట్టికోట ఆళ్వార్ స్వామి 2. భాస్కరభట్ల కృష్ణారావు 3. యం.వి. తిరుపతయ్య
4. దాశరథి రంగాచార్య 5. నవీన్

**IV.** కథ

1. శ్రీపాద సుబ్రహ్మణ్య శాస్త్రి 2. మధురాంతకం రాజారాం 3. నెల్లూరి కేశవ స్వామి
4. గూడూరి సీతారాం

**V.** నాటకం

1. పి.వి. రమణ 2. సుంకర సత్యనారాయణ 3. కెవైఎల్ నర్సింహారావు.

## ఆధార గ్రంథాలు


1. ఆంధ్ర సాహిత్య చరిత్ర సంగ్రహం - ఆచార్య ఖండవల్లి లక్ష్మీరంజనం
2. తెలుగు సాహిత్య సమీక్ష 1,2 భాగాలు - ఆచార్య జి. నాగయ్య
3. ఆంధ్ర వాఙ్మయ చరిత్ర - ఆచార్య దివాకర్ల వేంకటావధాని
4. ఆంధ్ర సాహిత్య చరిత్ర - పింగళి లక్ష్మీకాంతం
5. సామాజిక చారిత్రక నేపథ్యంలో తెలుగు సాహిత్య చరిత్ర - డా॥ ముదిగంటి సుజాతారెడ్డి
6. తెలంగాణ సాహిత్య చరిత్ర - ఆచార్య ఎస్.వి. రామారావు
7. తెలుగు సాహిత్య చరిత్ర - డా॥ వెలమల సిమ్మన్న
8. ముంగిలి - డా॥ సుంకిరెడ్డి నారాయణ రెడ్డి.
9. తెలంగాణ కథా వికాసం - సం. డా॥ పంతంగి వెంకటేశ్వర్లు
10. తెలంగాణ నాటక వికాసం - సం. డా॥ పంతంగి వెంకటేశ్వర్లు
11. తెలంగాణ నవలా వికాసం - సం. డా॥ పంతంగి వెంకటేశ్వర్లు

# Osmania University, Hyderabad.

CBCS Pattern of B.A.,

**Telugu (Modern Language)**

**4th Semester - Model paper - 4**

**సమయం 3 గం॥** **మార్కులు - 80**

## భాగం .... అ

**ఈ క్రింది వాటిలో ఏవైనా ఐదు ప్రశ్నలకు సమాధానాలు రాయండి. (5 × 4 = 20)**

1. కందుకూరి
2. మాడపాటి హనుమంత రావు
3. గూడూరి సీతారాం
4. గబ్బిలం
5. విశ్వంభర
6. చిల్లర దేవుళ్ళు
7. కథ
8. నాటకం

## భాగం .... ఆ (5 × 12 = 60)

**సూచన : అన్ని ప్రశ్నలకు జవాబులు వ్రాయుము.**

9. ఎ) ఆధునిక కవిత్వ యుగకర్త గురజాడ – చర్చించండి.

లేదా

బి) అభ్యుదయ కవిత్వ యుగకర్త శ్రీశ్రీ రచనలను వివరించండి.

10. ఎ) తెలంగాణ సాంస్కృతిక పునరుజ్జీవనంలో సురవరం ప్రతాపరెడ్డి విశిష్ట కృషిని వివరించండి.

లేదా

బి) అభ్యుదయ కవులుగా దాశరథి, సి.నారాయణ రెడ్డి గార్లను పరిచయం చేయండి.

11. ఎ) తెలంగాణ సమగ్ర జీవనాన్ని చిత్రించిన నవలాకారులు వట్టికోట, దాశరథి రంగాచార్యుల ప్రత్యేకత.

లేదా

బి) మనోవిశ్లేషణాత్మక నవలా రచయితగా నవీన్‌ను పరిచయం చేయండి.

12. ఎ) శ్రీపాద కథలల్లో జీవిత చిత్రణను వివరించండి.

లేదా

బి) నెల్లూరి కేశవస్వామి జీవితం – కథలను తెలపండి.

13. ఎ) తెలంగాణ రైతాంగ పోరాటంలో సుంకర నాటకాల ప్రాధాన్యాన్ని తెలపండి.

లేదా

బి) పి.వి.రమణ, కె.వై.ఎల్. నరసింహారావుల జీవితం, నాటకాలను పరిచయం చేయండి.

# Osmania University, Hyderabad.
CBCS Pattern of B.A.,
Syllabus
**Telugu (Modern Language) - Paper -5**
**5th Semester**

## వ్యాకరణం – ఛందస్సు – అలంకారాలు

**I.** సంజ్ఞా పరిచ్ఛేదం, సమాస పరిచ్ఛేదం – చిన్నయసూరి బాల వ్యాకరణం నుండి.

**II.** సంధి పరిచ్ఛేదం

**III.** వాక్య పరిచ్ఛేదం – బహుజనపల్లి సీతారామానుజాచార్యులు – ప్రౌఢ వ్యాకరణం నుండి

**IV.** ఛందస్సు

1. దశవిధ యతులు – స్వర, వర్గ, అఖండ, ప్రాది, బిందు, ప్లుత, సంయుక్తాక్షర, ఎక్కటి, పోలిక, సరస యతులు
2. షడ్విధ ప్రాసలు – సుకర, దుష్కర, ద్వి, త్రి, అను, అంత్య ప్రాసలు.

**V.** అలంకారాలు

ఉపమ, ఉత్ప్రేక్ష, రూపకం, అర్థాంతరన్యాసం, దృష్టాంతం, శ్లేష, ఉల్లేఖ, అతిశయోక్తి, యమకం, ఛేకానుప్రాస, లాటానుప్రాస, వృత్త్యనుప్రాస, ముక్తపదగ్రస్తం.

(నిత్యజీవితంలోనివి, ఆధునిక కవిత్వంలోనివి ఉదాహరణలుగా ఇచ్చేలా విద్యార్థులు స్వతంత్రంగా అలంకార యుత వాక్యం రాయడానికి ప్రేరణ కలిగేలా అధ్యాపకులు ప్రయత్నించాలి.)

## ఆధార గ్రంథాలు


1. బాల వ్యాకరణం – పరవస్తు చిన్నయసూరి
2. ప్రౌఢ వ్యాకరణం – బహుజనపల్లి సీతారామానుజాచార్యులు
3. కవిజనాశ్రయం – మల్లియ రేచన.

# Osmania University, Hyderabad.

CBCS Pattern of B.A.,

**Telugu (Modern Language)**

**5th Semester - Model paper - 5**

**సమయం 3 గం॥** **మార్కులు - 80**

## భాగం .... అ

**ఈ క్రింది వానిలో ఏవైనా ఐదు ప్రశ్నలకు సమాధానాలు రాయండి. (5 × 4 = 20)**

1. పరుషములు, సరళములు
2. బహుళము
3. సమాసము
4. అడఁకువ
5. క్రౌంజాయ
6. ముక్కంటి
7. స్వరయతి
8. లాటానుప్రాస

## భాగం .... ఆ (5 × 12 = 60)

**సూచన : అన్ని ప్రశ్నలకు జవాబులు వ్రాయుము.**

9. ఎ) ద్రుత ప్రకృతికములు, కళలు గూర్చి రాయండి.

లేదా

బి) సంస్కృత ప్రాకృత తుల్యంబగు భాష తత్సమంబు
సంస్కృత ప్రాకృత భవంబగు భాష తద్భవంబు - వ్యాఖ్యానించండి.

10. ఎ) ఆగమ సంధులను గూర్చి రాయండి.

లేదా

బి) అచ్చున కామ్రేడితంబు పరంబగునపుడు సంధి తఱచుగనగు.
క్రొత్త శబ్దమున కాద్యక్షర శేషంబునకుం గొన్ని యెడల నుగాగమంబును గొన్ని యెడల మీది హల్లునకు ద్విత్వంబునగు - వ్యాఖ్యానించండి.

11. ఎ) తెలుగులో వాక్య నిర్మాణాన్ని వివరించండి.

లేదా

బి) వాక్యమునా యోగ్యతాకాంక్షా సహితంబగు నర్థము గల యాసత్తి యుక్త పద సముదాయంబు.
పదములవి నామములు క్రియలవ్యయంబులని త్రివిధంబులు - వ్యాఖ్యానించండి.

12. ఎ) యతి అంటే ఏమిటి? వర్గ, అఖండ, బిందు యతులను లక్ష్య లక్షణ సమన్వయం చేయండి.

లేదా

బి) ప్రాస లక్షణాలను తెలిపి సుకర, దుష్కర, ద్విప్రాసల లక్షణాలను తెలిపి సమన్వయం చేయండి.

13. ఎ) అలంకారం అంటే ఏమిటి? అలంకారాల్లో భేదాలను తెలిపి కవిత్వంలో వాని ప్రాధాన్యతను వివరించండి.

లేదా

బి) ఉపమ, ఉత్ప్రేక్ష, యమకం అలంకారాలను సోదాహరణంగా వివరించండి.

# Osmania University, Hyderabad.

CBCS Pattern of B.A.,

Syllabus

**Telugu (Modern Language) - Paper - 6**

**6th Semester**

## తెలుగు భాషా చరిత్ర

**I.** 1. ఆంధ్రము – తెనుఁగు – తెలుఁగు – తెలంగాణ శబ్దాల వ్యుత్పత్తి – వ్యాప్తి.

2. ద్రావిడ భాషలు, ద్రావిడ భాషల్లో తెలుగు స్థానం.

**II.** తెలుగులో మాండలిక విజ్ఞానం – మాండలిక భేదాలు

తెలంగాణ భాషా స్వరూపం – కుల, వృత్తి మాండలికాలు.

**III.** ధ్వని పరిణామం – వర్ణ సమీకరణం, వర్ణ విభేదం, వర్ణ వ్యత్యయం, వర్ణ సామ్యం, తాలవ్యీకరణం. శ్వాసత – నాదత మొదలైనవి.

**IV.** అర్థ విపరిణామం – అర్థ సంకోచం, అర్థ వ్యాకోచం, సభ్యోక్తి, అర్థాపకర్ష, లోక నిరుక్తి మొ॥

**V.** 1. అన్యదేశ్యాలు – తెలుగులో ఉర్దూ, ఆంగ్ల, తమిళ, కన్నడ, ఫారసి, పోర్చుగీసు మొ॥ భాషాపదాలు ప్రవేశించిన తీరు (తెలంగాణ ప్రాంతీయ ఉదాహరణలు కూడా ఇవ్వడానికి అధ్యాపకులు ప్రయత్నించాలి)

2. ఆదాన – ప్రదానాలు.

## ఆధార గ్రంథాలు


1. తెలుగు భాషా చరిత్ర – సం॥ భద్రిరాజు కృష్ణమూర్తి
2. తెలుగు భాషా చరిత్ర – ప్రొ. వెలమల సిమ్మన్న.

# Osmania University, Hyderabad.

CBCS Pattern of B.A.,

**Telugu (Modern Language)**

**6th Semester - Model paper - 6**

**సమయం 3 గం॥** **మార్కులు - 80**

**భాగం .... అ**

**ఈ క్రింది వానిలో ఏవైనా ఐదు ప్రశ్నలకు సమాధానాలు రాయండి. (5 × 4 = 20)**

1. తెలంగాణ శబ్ద వ్యుత్పత్తి
2. దక్షిణ మండలం
3. తాలవ్యీకరణం
4. అర్ధ సంకోచం
5. సమీపస్థ అన్యదేశ్యాలు
6. ఆంధ్రము
7. గోండు
8. ఈ క్రిందివానిని జతపరచండి.

| | |
|---|---|
| నంగనాచి | తమిళం |
| ఇడ్లీ, సాంబారు | కన్నడం |
| బొప్పాయి | ఫారసీ |
| కుర్కీ | పోర్చుగీసు |

**భాగం .... ఆ (5 × 12 = 60)**

**సూచన : అన్ని ప్రశ్నలకు జవాబులు వ్రాయుము.**

9. ఎ) ఆంధ్రము – తెనుఁగు – తెలుఁగు పదాల వ్యుత్పత్తి, వ్యాప్తిని వివరించండి.

లేదా

బి) ద్రావిడ భాషల్లో తెలుగు స్థానాన్ని నిరూపించండి.

10. ఎ) శబ్ద పరిణామ హేతువులను వివరించండి.

లేదా

బి) తెలుగులో ధ్వని పరిణామ భేదాలను తెలపండి.

11. ఎ) మాండలిక విజ్ఞానం అంటే ఏమిటి? తెలుగులో మాండలిక భేదాలను తెలపండి.

లేదా

బి) తెలంగాణ భాషా స్వరూపం తెలిపి కుల, వృత్తి మాండలికాలను పరిచయం చేయండి.

12. ఎ) తెలుగు భాషలోని అర్థ పరిణామ హేతువులను తెలపండి.

లేదా

బి) అర్థ పరిణామ రీతులను వివరించండి.

13. ఎ) అన్యదేశ్యాలు అనగా నేమి? తెలుగులో అన్యదేశ్యాల రకాలను రాయండి.

లేదా

బి) ఆదాన, ప్రదానాలను నిర్వచించి ఆదాన కారణాలు, రకాలను వివరించండి.

**Osmania University, Hyderabad.**

CBCS Pattern of B.A.,

Syllabus

**Telugu (Modern Language) - Paper - 7**

**5 th Semester**

## ప్రాచీన సాహిత్య విమర్శ

**I.** కావ్య నిర్వచనములు

**II.** కావ్య ప్రయోజనాలు, కావ్య హేతువులు

**III.** కావ్యాత్మ

**IV.** రస సిద్ధాంతం – నిర్వచనం; రస సంఖ్య – రసము స్థాయీ భావాలు; రస నిష్ఠ

**V.** శబ్ద వృత్తులు – అభిద, లక్షణ, వ్యంజన

## ఆధార గ్రంథాలు

1. సాహిత్య శిల్ప సమీక్ష – పింగళి లక్ష్మీకాంతం
2. సాహిత్య సోపానములు – దివాకర్ల వేంకటావధాని
3. తెలుగులో సాహిత్య విమర్శ – ఎస్.వి. రామారావు
4. విమర్శ – మౌలిక లక్షణాలు – ముదిగొండ వీరభద్రయ్య

# Osmania University, Hyderabad.

CBCS Pattern of B.A.,

**Telugu (Modern Language)**

**5 th Semester - Model paper - 7**

**సమయం 3 గం॥** **మార్కులు - 80**

**భాగం .... అ**

**ఈ క్రింది వానిలో ఏవైనా ఐదు ప్రశ్నలకు సమాధానాలు రాయండి. (5 × 4 = 20)**

1. భరతుడు
2. కావ్యాలంకారము
3. రమణీయార్థ ప్రతిపాదక శబ్దః కావ్యమ్
4. ప్రతిభా
5. ఉపదేశం
6. ధ్వని సంప్రదాయం
7. విభావం
8. అభిద

**భాగం .... ఆ (5 × 12 = 60)**

**సూచన : అన్ని ప్రశ్నలకు జవాబులు వ్రాయుము.**

9. ఎ) కావ్యం, కవిత్వం అంటే ఏమిటి? మమ్మట, విశ్వనాథ, జగన్నాథుల నిర్వచనాలను చర్చించండి.

లేదా

బి) పాశ్చాత్యుల నిర్వచనాలను తెలపండి.

10. ఎ) కావ్య నిర్మాణ హేతువులను పేర్కొని వాటి ప్రాధాన్యతను వివరించండి.

లేదా

బి) కావ్య ప్రయోజనాలను పేర్కొనండి.

11. ఎ) భారతీయ ఆలంకారికుల కావ్యాత్మ వాదాలను వివరించండి.

లేదా

బి) రసం ఎవరిలో ఉంటుందో విశ్లేషించండి.

12. ఎ) రస సూత్రాన్ని పేర్కొని రస స్వరూపాన్ని నిరూపించండి.

లేదా

బి) నవ రసాలు ఏవో? చర్చించండి.

13. ఎ) శబ్ద వృత్తులు ఏవి? వానిలో అభిధా శక్తిని వివరించండి.

లేదా

బి) లక్షణ, వ్యంజన శక్తులను సోదాహరణంగా తెలపండి.

# Osmania University, Hyderabad.

CBCS Pattern of B.A.,

Syllabus

**Telugu (Modern Language) - Paper - 8**

**6th Semester**

## ఆధునిక సాహిత్య విమర్శ

**I.** విమర్శ నిర్వచనం – ఉత్తమ విమర్శ స్వరూపం
తెలుగు విమర్శ పరిణామం

**II.** విమర్శ లక్షణాలు, విమర్శ భేదాలు – ఆలంకారిక, స్వతంత్ర, గ్రంథ పరిష్కరణ, తులనాత్మక, చారిత్రక, కళాతత్వ, మనోవిశ్లేషణాత్మక, మార్క్సిస్ట్ మొదలైనవి

**III.** కథానిక లక్షణాలు – పరిణామం – భేదాలు

**IV.** వ్యాస స్వరూపం – పరిణామం – భేదాలు

**V.** నవలా లక్షణాలు – పరిణామం – భేదాలు

## ఆధార గ్రంథాలు


1. సాహిత్య శిల్ప సమీక్ష – పింగళి లక్ష్మీకాంతం
2. సాహిత్య సోపానములు – దివాకర్ల వేంకటావధాని
3. తెలుగులో సాహిత్య విమర్శ – ఎస్.వి. రామారావు
4. విమర్శ – మౌలిక లక్షణాలు – ముదిగొండ వీరభద్రయ్య

# Osmania University, Hyderabad.

CBCS Pattern of B.A.,

**Telugu (Modern Language)**

**6th Semester - Model paper - 8**

**సమయం 3 గం॥** **మార్కులు - 80**

**భాగం .... అ**

**ఈ క్రింది వానిలో ఏవైనా ఐదు ప్రశ్నలకు సమాధానాలు రాయండి. (5 × 4 = 20)**

1. సమాజం - సాహిత్యాల సంబంధం
2. విమర్శ అంటే ఏమిటి?
3. పాండిత్యం
4. లక్షణ విమర్శ
5. ఎత్తుగడ
6. వ్యాసప్రారంభం
7. దాశరథి రంగాచార్య
8. ప్రజల మనిషి

**భాగం .... ఆ (5 × 12 = 60)**

**సూచన : అన్ని ప్రశ్నలకు జవాబులు వ్రాయుము.**

9. ఎ) విమర్శ అంటే ఏమిటి? కవి విమర్శకుల భేదాన్ని, విమర్శ స్వభావాన్ని వివరించండి.

లేదా

బి) విమర్శ స్వరూపం తెలిపి, తెలుగులో విమర్శ పరిణామాన్ని వివరించండి.

10. ఎ) ఉత్తమ విమర్శకుని లక్షణాలు తెలపండి.

లేదా

బి) విమర్శ భేదాలను వివరించండి.

11. ఎ) కథానిక అంటే నిర్వచించి లక్షణాలను తెలపండి.

లేదా

బి) కథానిక భేదాలు, తెలుగు కథానిక పరిణామాన్ని వివరించండి.

12. ఎ) వ్యాసం అంటే ఏమిటి? వ్యాస లక్షనాలను రాయండి.

లేదా

బి) తెలుగులో వ్యాస పరిణామం తెలిపి, వ్యాస భేదాలను వివరించండి.

13. ఎ) నవలా లక్షణాలను విశ్లేషించండి.

లేదా

బి) నవలా ప్రక్రియ పరిణామం, నవలా భేదాలను విశ్లేషించండి.

**Osmania University, Hyderabad.**

CBCS Pattern of B.A., B.Sc., B.Com., & B.B.A.,

Syllabus

**Telugu (Second Language) - Paper - 1**

**1st Semester**

**ప్రాచీన పద్యభాగం**

1. శకుంతలోపాఖ్యానం
2. గొడగూచి
3. త్యాగనిరతి

**ఆధునిక కవిత్వం**

1. కాసులు
2. రాజు – కవి
3. గంగిరెద్దు
4. జయభేరి

**ఉపవాచకం**

రుద్రమదేవి (నవల)

**భాషా విభాగం**

భాషాభాగాలు, సాధుశబ్దాల గుర్తింపు

పర్యాయ పదాలు, నానార్థాలు

పాఠ్యగ్రంథం తెలుగు అకాడమీ ప్రచురించిన 'సాహితీ మంజీర'. దీనిలో రెండు పాఠాలు (సంవరణుని తపస్సు, శ్రీరంగక్షేత్ర మహిమ) ఉస్మానియా విశ్వవిద్యాలయ పరిధిలోని డిగ్రీ ద్వితీయభాష (తెలుగు) విద్యార్థులకు తొలగించి, వాటిని మోడర్న్ లాంగ్వేజ్ (తెలుగు) విద్యార్థులకు నిర్దేశించనైనది.

**పరీక్షా పద్ధతి**

| | |
|---|---|
| ఎ. ఇంటర్నల్ ఎసెస్‌మెంట్ | 20 మార్కులు |
| బి. సెమిస్టర్ పరీక్ష | 80 మార్కులు |

# Osmania University, Hyderabad.

CBCS Pattern of B.A., B.Sc., B.Com., & B.B.A.,

**Telugu (Second Language)**

**1st Semester - Model Paper - 1**

**సమయం 3 గం॥** **మార్కులు - 80**

## భాగం .... అ

**ఈ క్రింది వాటిలో ఏవైనా ఐదు ప్రశ్నలకు సమాధానాలు రాయండి. (5 × 4 = 20)**

**1. ఈ క్రింది పదాలకు నానార్థాలు రాయండి.**

1. అద్రి  2. క్షీరము  3. తార  4. నారీ

**2. ఈ క్రింది పదాలకు పర్యాయ పదాలు రాయండి.**

1. గోవు  2. ఏడాది  3. కడప  4. చెవి

**3. ఈ క్రిందివానిలో గీత గీసిన పదాల యొక్క భాషా భాగాలను గుర్తించండి.**

1. విజయవాడ పెద్ద పట్టణం  2. మనము భారతీయులం

3. రాముడు నల్లని వాడు  4. శ్రీను గ్రంథాలయానికి వెళ్ళాడు.

**4. ఈ క్రిందివానికి సాధురూపాలు రాయండి.**

1. రావనుడు  2. రుషి  3. పాటము  4. భాద

**5. ఓరుగల్లు కోట గూర్చి రాయండి.**

**6. గురజాడ అప్పారావు గురించి రాయండి.**

**7. ఈ క్రిందివానిని జతపరచండి.**

| | | |
|---|---|---|
| 1. గురజాడ | ( ) | ఎ. స్వప్నలోకం |
| 2. గంగిరెద్దు | ( ) | బి. శ్రీశ్రీ |
| 3. నన్నయ్య | ( ) | సి. కాసులు |
| 4. రుద్రమదేవి | ( ) | డి. ముగ్గురు |
| 5. విక్రమార్కుడు | ( ) | ఇ. ఓరుగల్లు |
| 6. జయభేరి | ( ) | ఎఫ్. పల్లా దుర్గయ్య |
| 7. జాషువా | ( ) | జి. మహాభారతం |
| 8. కవిత్రయం | ( ) | హెచ్. ఉజ్జయిని |

**8. ఈ క్రింది పద్యానికి భావం రాయండి.**

నేలయు నింగియు నిండగ
వాలుచు దళమైన చీకువాలేచిన ద
త్కాలంబున జన మొప్పెను
నీలి సలిలమునను గడప నించిన మాడ్కిన్.

## భాగం .... ఆ

**అన్ని ప్రశ్నలకు సమాధానాలు రాయండి. ప్రతి ప్రశ్నకు 12 మార్కులు (5 × 12 = 60)**

**9. ఈ క్రిందివానిలో ఒక పద్యానికి సమగ్ర వ్యాఖ్య రాయండి.**

తడయక పుట్టిననాద తల్లిచే దండ్రిచే విడువ
బడితి నిప్పుడు పతి చేతను విడువబడియెద నొక్కో
నుడుపులు వేయు నింకేల యిప్పాటి నోములు దొల్లి
కడగి నోచితిని గాకేమి యనుచును గందె డెండమున్

**లేదా**

అచ్చుటె పద్యముం బ్రతిమ లన్నిటి నేర్పడ జూచి యాత్మలో
నచ్చెరువంది భూమివరు డచ్చెఱు వప్పుడె నిండజేయగా
నిచ్చ దలంచి వేళ కొఱ కించుక సేపు సహించి యుండగా
నిచ్చ యెఱుంగు సంగతి దినేశుడు దగ్గఱె బశ్చిమాంబుధిన్

**10. ఈ క్రిందివానిలో అ భాగం నుండి రెండింటికి, ఆ భాగం నుండి రెండిటికి సందర్భ సహిత వ్యాఖ్యలు రాయండి.**

**అ భాగం**

1. తప్ప బలుకనగునె ధార్మికులకు
2. కదు వేడియో నీరు గలసిన పనియో?
3. కరదీపిక కరణి శీతకరుడుదయించెన్
4. సారమతీ చనునె నాటి సత్యము కలుగన్.

**ఆ భాగం**

1. ప్రేమ పెంచక పెరుగునే
2. సుకవి జీవించు ప్రజల నాలుకల యందు
3. కరదీపిక కరణి శీతకరుడుదయించెన్
4. సమిధ నొక్కటి ఆహుతిచ్చాను

**11. ఈ క్రిందివానిలో ఏదైనా ఒక్క ప్రశ్నకు సమాధానం రాయండి.**

1. గొడగూచి కథలోని ముగ్ధభక్తిని వివరించండి.
2. విక్రమార్కుని త్యాగనిరతిని గూర్చి తెలపండి.

**12. ఈ క్రింది వానిలో ఏదైనా ఒక ప్రశ్నకు సమాధానం రాయండి.**

1. జాషువా కవి గొప్పదనాన్ని వివరించిన తీరు తెలపండి.
2. గంగిరెద్దు కథాంశాన్ని తెలపండి.

**13. ఈ క్రిందివానిలో ఏదైనా ఒక ప్రశ్నకు సమాధానం రాయండి.**

1. రుద్రమదేవి గురించి వివరించండి.
2. ధర్మవర్ధనుని పాత్ర చిత్రణ

**Osmania University, Hyderabad.**

CBCS Pattern of B.A., B.Sc., B.Com., & B.B.A.,

Syllabus

**Telugu (Second Language) - Paper - 2**

**2nd Semester**

**ప్రాచీన పద్యభాగం**

1. గజేంద్ర మోక్షము
2. హనుమత్సందేశము
3. సుభాషితములు

**ఆధునిక కవిత్వం**

1. అంతర్నాదము
2. ప్రపంచ పదులు
3. రోడ్డురోలర్
4. ఆల్విదా

**వచన విభాగం**

1. యుగాంతం
2. ఎంకన్న
3. మామిడి పండు
4. మా ఊరు పోయింది
5. ఇదీ ఒక కళే – పేరులు దారులు గుర్తుంచుకోవడం

**భాషా విభాగం**

సంధులు, సమాసాలు

**పరీక్షా పద్ధతి**

| | |
|---|---|
| ఎ. ఇంటర్నల్ ఎసెస్‌మెంట్ | 20 మార్కులు |
| బి. సెమిస్టర్ పరీక్ష | 80 మార్కులు |

## **Osmania University, Hyderabad.**

CBCS Pattern of B.A., B.Sc., B.Com., & B.B.A.,

**Telugu (Second Language)**

**2nd Semester - Model Paper - 2**

**సమయం 3 గం॥** **మార్కులు - 80**

### భాగం .... అ

**ఈ క్రింది వాటిలో ఏవైనా ఐదు ప్రశ్నలకు సమాధానాలు రాయండి. (5 × 4 = 20)**

**1. ఈ క్రింది నాలుగు పదాలను విడదీసి సంధి పేర్లు రాయండి.**

1. మునీశ్వర 2. దేవర్షి 3. పేదరాలు 4. ఔరౌర

**2. ఈ క్రింది సంధులకు లక్ష్య లక్షణ సమన్వయం చేయండి.**

1. యణాదేశ సంధి 2. త్రిక సంధి

**3. ఈ క్రింది నాలుగు సమాసాలకు విగ్రహ వాక్యాలు రాసి ఏ సమాసాలో తెలపండి.**

1. పూర్వ కాలము 2. అధర్మము 3. శ్వేత పద్మము 4. పంచపాండవులు

**4. ఈ క్రింది సమాసాలకు లక్ష్య లక్షణ సమన్వయం చేయండి.**

1. బహువ్రీహి సమాసం 2. ద్వంద్వ సమాసం

**5. అంతర్నాద పాఠ్యభాగ నేపథ్యం రాయండి.**

**6. యుగాంతం కథలో రచయిత ఏమి సూచించారు.**

**7. ఈ క్రిందివానిని జతపరచండి.**

| | | |
|---|---|---|
| 1. గురజాడ | ( ) | ఎ. డా. సి. నారాయణ రెడ్డి |
| 2. వీరభద్ర విజయం | ( ) | బి. ఏనుగు లక్ష్మణ కవి |
| 3. మొల్ల | ( ) | సి. దాశరథి |
| 4. సుభాషితములు | ( ) | డి. పేర్వారం జగన్నాథం |
| 5. అంతర్నాదము | ( ) | ఇ. పోతన |
| 6. జ్ఞానపీఠ కవి | ( ) | ఎఫ్. రామాయణ రచయిత్రి |
| 7. రోడ్డు రోలర్ | ( ) | జి. కన్యాశుల్కం |

**8. ఈ క్రింది పద్యానికి భావం రాయండి.**

రంగు రంగుల పూలతో బతుకమ్మలు అందంగా మెరుస్తున్నాయి. వాటిని చూస్తూ నిలబడింది సుజాత. హఠాత్తుగా ఆమె కళ్ళలో నీళ్ళు తిరిగాయి. (అలా ఎందుకు జరిగిందో, ఆ తర్వాత ఏమై ఉంటుందో ఊహిస్తూ చిన్న కథ రాయండి)

### భాగం .... ఆ

**అన్ని ప్రశ్నలకు సమాధానాలు రాయండి. ప్రతి ప్రశ్నకు 12 మార్కులు (5 × 12 = 60)**

**9. ఈ క్రిందివానిలో ఒక పద్యానికి సమగ్ర వ్యాఖ్య రాయండి.**

తివిరి యిసుమున దైలంబు దీయవచ్చు
దవిలి మృగతృష్ణలో నీరు ద్రావవచ్చు
దిరిగి కుందేటి కొమ్ము సాధించవచ్చు
జేరి మూర్ఖుని మనసు రంజింపరాదు

**లేదా**

నీ విభుదబ్ధి దాటి ధరణీతల నాథులు సన్నుతింప సు
గ్రీవ సుషేణ ముఖ బల బృందముతో నరుదెంచి నీచునిన్
రావణు నాజిలో దునిమి రాజసమొప్పగ నిన్ను గొందు సే
నావళి తోడ నీ పురికి నారయ నేగు నిజంబు నమ్ముమా!

**10. ఈ క్రిందివానిలో అ భాగం నుండి రెండింటికి, ఆ భాగం నుండి రెండిటికి సందర్భ సహిత వ్యాఖ్యలు రాయండి.**

**అ భాగం**

1. సుఖము దుఃఖము కార్యార్థి చూడడెందు
2. వరుస సౌమిత్రి బంగారు వన్నెవాడు
3. సిద్ధ గుణంబులు సజ్జనాళికిన్
4. దొరలకు నెందున్.

**ఆ భాగం**

1. జలధారల్ చల్లి చల్లార్చెదన్
2. బతుకీడ్చుకుపోతే ఏం లాభం
3. నిన్ను లోకం గుర్తు పట్టకుండ చేస్తుంది
4. మిన్ను విరిగి పడి పోయింది

**11. ఈ క్రిందివానిలో ఏదైనా ఒక్క ప్రశ్నకు సమాధానం రాయండి.**

1. సుభాషితాల ప్రయోజనాన్ని తెలపండి.
2. హనుమత్ సందేశాన్ని గురించి తెలపండి.

**12. ఈ క్రింది వానిలో ఏదైనా ఒక ప్రశ్నకు సమాధానం రాయండి.**

1. ప్రపంచ పదులు పాఠ్యభాగ సారాంశం రాయండి.
2. రోడ్డు రోలర్ సందేశం రాయండి.

**13. ఈ క్రిందివానిలో ఏదైనా ఒక ప్రశ్నకు సమాధానం రాయండి.**

1. ఎంకన్న వృత్తాంతం రాయండి.
2. విదేశీయులు మామిడి పండును ఎలా అభిమానించారో తెలపండి.

**Osmania University, Hyderabad.**

CBCS Pattern of B.A., B.Sc., B.Com., & B.B.A.,

Syllabus

**Telugu (Second Language) - Paper - 3**

**3rd Semester**

**ప్రాచీన పద్యభాగం**

1. ధర్మజుని వాక్చాతుర్యం ... తిక్కన
2. విభీషణ శరణాగతి ... గోన బుద్ధారెడ్డి
3. గుణనిధి కథ ... శ్రీనాథుడు

**ఆధునిక పద్యభాగం**

1. రైతు ప్రశస్తి ... వానమామలై జగన్నాథాచార్యులు
2. గురుదక్షిణ ... అంబటి లక్ష్మీనరసింహరాజు
3. గుడిసెలు కాలిపోతున్నై ... డా॥ బోయి భీమన్న

**వచన విభాగం (నాటకం)**

చలిచీమలు (సాంఘిక నాటకం) ... పి.వి. రమణ

**అలంకారాలు**

**శబ్దాలంకారాలు :** వృత్త్యనుప్రాస, ఛేకానుప్రాస, లాటానుప్రాస, అంత్యానుప్రాస, యమకం, ముక్తపదగ్రస్తాలంకారాలు.

**అర్థాలంకారాలు :** ఉపమ, ఉత్ప్రేక్ష, రూపక, స్వభావోక్తి, ఉల్లేఖ, అర్థాంతరన్యాస, శ్లేష, దృష్టాంతాలంకారాలు.

## పరీక్షా పద్ధతి

| | |
|---|---|
| ఎ. ఇంటర్నల్ ఎసెస్‌మెంట్ | 20 మార్కులు |
| బి. సెమిస్టర్ పరీక్ష | 80 మార్కులు |

Osmania University telugu 2nd year 3rd sem modal paper

BA B.COM.BSC,BBA (ద్వితీయభాష తెలుగు )

అభాగం

ఈక్రిందివానిలో ఐదు ప్రశ్నలకుసమాధానంవ్రాయండి 5x4=20

1. ఈ దురవస్థల కోర్వవచ్చునే?.....సందర్భసహిత వ్యాఖ్య వ్రాయండి
2. కీర్తినీయట్టి యాగ దీక్షితుడు లేడు.... సందర్భసహిత వ్యాఖ్య వ్రాయండి
3. నక్కయైతోక వాల్చికొనియే........ సందర్భసహిత వ్యాఖ్య వ్రాయండి
4. గురుదక్షిణయె యదియు పదివేలు సుమీ...... సందర్భసహిత వ్యాఖ్య వ్రాయండి
5. యమకాలంకారాన్ని ఉదాహరణ తో వివరించండి.
6. పరంధామయ్య పాత్ర చిత్రాణ
7. యజ్ఞదత్తుని గూర్చి రాయండి
8. ఈ క్రిందివాక్యాలను తెలుగు లోనికి అనువదించండి.

   **Mr.Trump's late night twitter blunder that involved a typo had left the Twitter users puzzled. The typo namely "covfefe" had been later deleted by the President yet it got people talking. He inadvertently typed 'covfefe' instead of typing 'coverage' and his tweet went viral. He tweeted, "Despite the constant negative press covfefe". This was the birth of covfefe. But will this buzzword become a word in itself in the future? Only time will tell.**

ఆ భాగం

ఈ క్రింది అన్ని ప్రశ్నలకు సమాధానంవ్రాయండి 5x12=60

9. ఈక్రిందిపద్యాలలో ఒకదానికి సమగ్ర వ్యాఖ్యను వ్రాయండి

(అ)మనమున బక్ష పాత గతి మాదేనా మానుముధర్మనీతి వ

ర్తనములరెండు దిక్కుల హితంబునుబెంపుము,గల్గునట్టి చొ

ప్పున విడురానిసజ్జనుల బుద్ధికి రా నుచితంబుతోడి మె

ల్పున బరుసందనంబునను భూపతులెల్ల నెఱుంగా నాడుమీ.

(ఆ) విడువక నీవు పట్టణము వీధుల వీధుల వెట్టీ వాడపై

చెడుగుల గూడి ధౌర్త్యములు సేయ మహీరమణుండెటింగెనో

విడుచును సోమయాజి మను వృత్తులు చేకొను నెల్లంభంగులస్

జెడుదుము నీకతంబునను జీర యు గూడును లేక పుత్రకా/

10. సాగరయ్య గుణశీలములు వివరించండి

లేదా

బోయ భీమన్న ఆవేదనను గుడిసెలు కాలిపోతున్నాయికవితద్వారా తెలుపండి

11. చలిచీమలు నాటక ఇతివృత్తాంతాన్ని వివరించండి.

లేదా

చలిచీమలు నాటకంలోని విశాలాక్షిగుణశీలములు వివరించండి.

12. అమితగారాబం సంతానాన్ని చెడగొడుతుంది –గుణనిధికథ ద్వారా తెలుపండి

లేదా

గోవిందయ్య దురాగతాలను తెలుపండి

13. ఉపమా , అంత్యానుప్రాస అలంకారాలను లక్ష్య,లక్షణ తో వివరించండి.

లేదా

ఈక్రింది పద్యపాదాలలోని అలంకారాలను గుర్తించి లక్షణాలను తెలుపండి.

1.అతని కృపాంబునిధిలోన మనుజేశ్వరుడు క్రమ్మఱ నోలలార్చి

2.తల్లి బడి కొల్లి చట్టంచు నుల్ల సంబు లాడుదురు.

NOTE_ విద్యార్థులనుండి వచ్చిన విన్నపముల మేరకు ప్రశ్న 12 లో(1) ఒకటి ప్రాచీన పద్య భాగము నుండి ( 1)ఒకటి నాటకం నుండి ఇవ్వబడినది. మరియు ప్రశ్న 13 లో అలంకారాలు మూడింటికి(3) బదులు రెండు (2) గామార్చబడినది. ఈ చిన్న మార్పునుగమనించగలరు .మిగిలిన ప్రశ్నలలో ఏ మార్పు లేదు.

BOS ou తెలుగు శాఖ

HEAD
DEPT. OF TELUGU
OSMANIA UNIVERSITY
HYDERABAD

Chairman
Board of Studies In Telugu
Osmania University Hyderabad

# Osmania University, Hyderabad.

CBCS Pattern of B.A., B.Sc., B.Com., & B.B.A.,

Syllabus

**Telugu (Second Language) - Paper - 4**

**4th Semester**

### ప్రాచీన పద్యభాగం

1. నారద గానమాత్సర్యం ... పింగళి సూరన
2. వాగ్దాన భంగం ... ఆసూరి మరింగంటి వేంకట నరసింహాచార్యులు
3. నారసింహ శతకం ... ధర్మపురి శేషప్ప

### ఆధునిక పద్యభాగం

1. నరుడ నేను, నరుడ నేను ... కాళోజీ
2. ఆర్తగీతం ... దేవరకొండ బాలగంగాధర తిలక్
3. దేవరకొండ దుర్గం ... డా॥ ముకురాల రామారెడ్డి

### వచన విభాగం

1. అర్ధరాత్రి అరుణోదయం ... దాశరథి రంగాచార్య
2. సి.పి.బ్రౌన్ సాహిత్య సేవ ... జానమద్ది హనుమచ్ఛాస్త్రి
3. మన గ్రామ నామాలు ... డా॥ కపిలవాయి లింగమూర్తి
4. నివురు తొలగిన నిప్పు ... పోల్కంపల్లి శాంతాదేవి
5. కొండమల్లెలు ... ఇల్లిందల సరస్వతీదేవి

### ఛందస్సు

పాఠ్యగ్రంథము లోనివి

### సామాజిక వ్యాసం

### పరీక్షా పద్ధతి

ఎ. ఇంటర్నల్ ఎసెస్మెంట్ 20 మార్కులు

బి. సెమిస్టర్ పరీక్ష 80 మార్కులు

**Osmania university Hyderabad**

**BA/B.COM/BSC/BBA**

**CBCS Pattern SEMESTER—04 .TELUGU (S.L)**

**తెలుగు (ద్వితీయ భాష ) నాల్గవ సెమిస్టర్**

**MODEL QUESTION PAPER (2017-2018)**

**అ-భాగం**

**ఏదేని ఐదుప్రశ్నలకు సమాధానం రాయాలి** **5x4=20**

1.ఉత్తముల మహిమ నీరు కొలది తామరసుమ్మీ- -----సందర్భసహిత వ్యాఖ్య రాయండి.

2.తెగు నా పాండవులతోడ నిక బాంధవమున్ ---- సందర్భసహిత వ్యాఖ్య రాయండి.

3.చావు రాక మున్నే పిరికి; చావు చావలేనునేను ---- సందర్భసహిత వ్యాఖ్య రాయండి.

4.విధి ఇన్ని కత్తులను దూసినదేమీ?------- సందర్భసహిత వ్యాఖ్య రాయండి

5.ఆటవెలది పద్యాన్ని ఉదాహరణతో వివరించండి.

6. ధర్మపురి శేషప్ప కవి గురించి వివరించండి.

7.కొండమల్లెలు కధానిక నుండి పోచాలు పాత్రనుగూర్చి వ్రాయండి.

8.స్వచ్ఛభారత్ పై మీ అభిప్రాయాన్ని ఒక కవిత ద్వార తెలుపండి.

**ఆభాగం**

**ఏదేని ఐదుప్రశ్నలకు సమాధానంరాయాలి** **12x5=60**

9.ఈ కిందిపద్యాలలో **ఒక దానికి** ప్రతి పదార్థతాత్పర్యాలు, సమగ్రవ్యాఖ్యను వ్రాయండి.

(అ ) వారిద పంక్తిలో వెడలి వచ్చు మెఱుంగుల పిండునా, సఖీ
వారముతో రమా రమణి వచ్చెను.హెగ్గడిదికత్తె లెందటే,
గోరి భజింప, నా కొలువు కూటము ముందటి వంక నొప్పు సిం
గారపు దోటనుండి యధికంబగు వైభవ మింపు మీఱ గన్

(ఆ) కనుగవ కెంపు బార మదికళ్వళమాంతకు బెంపుదేర,హె
చ్చిన తమిమీర జెక్కుగవప చెమ్మట జార ప్రలంబ వైరి పై
తన కసి దీర పట్టువిడి తాలిమి దూర సరోష భీషణా

నన మలరార, నా కమలా నాభుని చెంతకు జేరి యిట్లనెన్

10.దేవర కొండ దుర్గ వైభవాన్ని వివరించండి.

**లేదా**

తిలక్ ఆర్తగీతం ద్వారా వెలిబుచ్చిన అభిప్రాయాన్ని తెలుపండి.

11. సి.పి బ్రౌన్ సాహిత్య సేవను వివరించండి.

**లేదా**

1947 ఆగస్టు 15 కాలంనాటి హైదరాబాద్ పరిస్థితులను తెలుపండి.

12.వాగ్దానభంగం పాఠ్యాంశసారాంశాన్ని తెలపండి.

**లేదా**

నివురుతొలగిన నిప్పు కథానికలో రమణ పాత్ర గురించి రచయిత్రి భావాలు వివరించండి.

13.చంపకమాల, మత్తేభ లక్షణాలను,ఛందస్సును సోదాహరణంగా వివరించండి.

**లేదా**

ఈ కింందిపద్యపాదాలకు గణవిభజన చేసి యతిప్రాసలు తెలిపి ఛందస్సును నిర్ణయించండి.

(అ) ఏనును దుంబురుం డెచటి కేగె?గృహంబున నున్న వాడె?యం

(ఆ) వైకుంఠంబున నొక్క నాడతులితైశ్వర్యండు విష్ణుండు నా

....................

సూచన ; విద్యార్థులనుండి ,అధ్యాపకులనుండి వచ్చిన విన్నపాల మేరకు ప్రశ్న 12లో ప్రాచీనపద్యభాగంనుండి కథానికలనుండి ప్రశ్నలను ఇవ్వడానికి నిర్ణయించనైంది. అలాగే ప్రశ్న 13లో ఛందస్సుకి సంబంధించి మూడింటికి బదులు రెండు రాస్తే సరిపోతుంది.

B.O.S

తెలుగుశాఖ-OU

Chairman
Board of Studies In Telugu
Osmania University Hyderabad

Head

తెలుగుశాఖ-OU

HEAD
DEPT. OF TELUGU
OSMANIA UNIVERSITY
HYDERABAD-500 007